

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 331 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 02, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



కేయూ ప్రక్షాళనపై ప్రతాపం !

కేయూ ప్రక్షాళనపై "ప్రతాపం"

అభివృద్ధికి ఆమడ దూరాన కేయూ పాలన.

వీసీ స్థాయి అధికారి ప్రతాప్ రెడ్డి అబద్దాలకు ఎగబడుతున్నాడు.

కేయూలో ఆడోళ్ళ ముందు ఫోజులు కొట్టే అధికారులంతా మగాళ్ళలా పీలవుతున్నారు.

భూకబ్జాదారుడుతో జర్నలిస్టు తల్లిని తిట్టించి జీతం ఇచ్చి పెంచి పోషిస్తున్న కేయూ అధికారులు.

ఆర్ఎస్ఎస్ గుండాను పెంచి పోషిస్తున్న వీసీ.

పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను నాశనం చేస్తున్న కేయూ ఈసీ సమూహం.

విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతున్న వీసీ ప్రతాప్ రెడ్డి.

కేయూలో పనికిమాలిన సమావేశాలు పెడుతూ దాన్నే అభివృద్ధి లాగా ప్రచారం చేస్తున్నారు.

కేయూలో అవినీతి అక్రమాలకు కొదవలేదు.

కేయూ పాలకమండలి సమావేశాలు అక్రమాలతో నిండిపోతున్నాయి.

అవినీతి అక్రమార్కులంతా వీసీ చాంబర్ ను గుత్తపట్టుకున్నారు.

ఎగ్జామ్ బ్రాంచ్ అక్రమాలపై సిఐడి విచారణ జరిపించాలి.

ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు అవినీతిపై విచారణ చేపట్టాలి : డాక్టర్ బరిగెల శివ

కాకతీయ విశ్వవిద్యాలయంలో పాలనాపరమైన వ్యవహారాలు మరోసారి వివాదాస్పదంగా మారాయి. వీసీ ప్రతాప్‌రెడ్డి పాలనపై డాక్టర్ బరిగెల శివ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయంలో అభివృద్ధి కంటే సమావేశాలు, ప్రచారానికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఎగ్జామ్ బ్రాంచ్‌లో అక్రమాలు జరుగుతున్నాయంటూ సీఐడీ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి కొనసాగుతున్న పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పాలకమండలి సమావేశాల నిర్ణయాలను పారదర్శకంగా వెల్లడించాలని సూచించారు. విశ్వవిద్యాలయ భూముల ఆక్రమణలు, నిర్మాణాలు, ఆర్థిక లావాదేవీలపై విచారణ జరగాలని పేర్కొన్నారు. హాస్టళ్ల నిర్వహణ, టెండర్లు, ఫైనాన్స్ విభాగాల వ్యవహారాలపైనా ఆరోపణలు చేశారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ జగన్మోహన్‌రాజుపై వచ్చిన ఆరోపణలను పరిశీలించాలని కోరారు. కేయూ ప్రక్షాళనకు ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డాక్టర్ బరిగెల శివ విజ్ఞప్తి చేశారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)






2

ఏపీలో నాలుగు వార్డుల్లో రీపోలింగ్.. ఎస్ఈసీ ఆదేశాలు

బూత్ ఆక్రమణల ఫిర్యాదులతో మళ్లీ పోలింగ్ నిర్వహణ

అమరావతి, నవంబర్ 2 (జై భీమ్ న్యూస్) :



ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పురపాలక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మూడు పురపాలక సంఘాల పరిధిలోని నాలుగు వార్డుల్లో సోమవారం రీపోలింగ్ నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆదేశించింది. నవంబర్ 1న జరిగిన పోలింగ్ సందర్భంగా పలుచోట్ల బూత్ ఆక్రమణలు జరిగినట్లు ఫిర్యాదులు అందడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అనంతపురం, మాచర్ల, చీమకుర్తి పురపాలక సంఘాల పరిధిలోని నాలుగు వార్డుల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. సంబంధిత జిల్లా కలెక్టర్లు సమర్పించిన నివేదికలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఆదివారం ఎస్ఈసీ రీపోలింగ్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243జెడ్ఏ, పురపాలక సంస్థల చట్టం–1955లోని సెక్షన్ 59ఏ (2)(ఏ) ప్రకారం ఈ ఆదేశాలు ఇచ్చినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. 2026 పురపాలక ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా రీపోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్రబోయిన ముత్తయ్య కన్నుమూత

వైద్యుల తీవ్ర ప్రయత్నాలు ఫలించలేదు.. ముత్తయ్య మృతిపై డా. బరిగెల శివ తీవ్ర ఆవేదన

కన్నీటి పర్యంతమైన గ్రామ పెద్దలు.. పలువురి ఘన నివాళులు

3



మోదీని రావణుడితో పోల్చిన సీఎం రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్) :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేశారు. మోదీని రావణుడితో పోలుస్తూ, తెలంగాణ నుంచి ఢిల్లీకి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను వానరసేనగా అభివర్ణించారు. ఢిల్లీలో 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఛలో ఢిల్లీ' నిరసన ర్యాలీ సందర్భంగా తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రామాయణాన్ని ప్రస్తావిస్తూ.. శ్రీలంకలో రావణుడిని ఓడించేందుకు రాముడికి సహాయంగా వానరసేన తరలివెళ్లినట్లే, రావణుడి వంటి మోదీని ఓడించేందుకు తెలంగాణ నుంచి తమ వానరసేన ఢిల్లీకి వచ్చిందని అన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేదల ఓట్లను తొలగించి బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల ఓట్లు తొలగించారని, ఈ సంఖ్య 20 కోట్లకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.

ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్.. రీపోలింగ్‌కు డిమాండ్

పులివెందులలో ఎన్నికల అక్రమాలు జరిగాయంటూ జగన్ ఆరోపణ

పులివెందుల, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్) :



కడప జిల్లా పులివెందులలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామికంగా మారిందని, అధికార టీడీపీ నేతలు రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ రీపోలింగ్ నిర్వహిస్తేనే తాను ఓటు వేస్తానని స్పష్టం చేశారు. తాను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందని ప్రజలు భావిస్తారని, కానీ ఇక్కడ ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వ్యాఖ్యానించారు. పులివెందులలో ఎన్నికలను రద్దు చేసి మళ్లీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం, అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలుగా మారారని విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని సుమారు 80 పోలింగ్ కేంద్రాల్లో 70కి పైగా చోట్ల తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ కార్యకర్తలు అనుమతించలేదని ఆరోపించారు. తెల్లవారుజాము నుంచే బూత్‌లను తమ ఆధీనంలోకి తీసుకుని ఓటర్లను అడ్డుకున్నారని, ఓటరు స్లిప్పులు లాక్కున్నారని, కొందరిని వెనక్కి పంపిస్తూ వారి ఓటు ఇప్పటికే నమోదైందని చెప్పారని అన్నారు. ఈ క్రమంలో తమ పార్టీ ఏజెంట్ సునందపై దాడి జరగడంతో ఆమె చేతికి గాయమైందని తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

కేయూ ప్రక్షాళనపై "ప్రతాపం"

అభివృద్ధికి ఆమడ దూరాన కేయూ పాలన.
వీసీ స్థాయి అధికారి ప్రతాప్ రెడ్డి అబద్దాలకు ఎగబడుతున్నాడు.
కేయూలో ఆడోళ్ళ ముందు ఫోజులు కొట్టే అధికారులంతా మగాళ్ళలా పీలవుతున్నారు.
భూకబ్జాదారుడుతో జర్నలిస్టు తల్లిని తిట్టించి జీతం ఇచ్చి పెంచి పోషిస్తున్న కేయూ అధికారులు.
ఆర్ఎస్ఎస్ గుండాను పెంచి పోషిస్తున్న వీసీ.
పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను నాశనం చేస్తున్న కేయూ ఈసీ సమూహం.
విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతున్న వీసీ ప్రతాప్ రెడ్డి.
కేయూలో పనికిమాలిన సమావేశాలు పెడుతూ దాన్నే అభివృద్ధి లాగా ప్రచారం చేస్తున్నారు.
కేయూలో అవినీతి అక్రమాలకు కొదవలేదు.
కేయూ పాలకమండలి సమావేశాలు అక్రమాలతో నిండిపోతున్నాయి.
అవినీతి అక్రమార్కులంతా వీసీ చాంబర్ ను గుత్తపట్టుకున్నారు.
ఎగ్జామ్ బ్రాంచ్ అక్రమాలపై సిఐడి విచారణ జరిపించాలి.
ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు అవినీతిపై విచారణ చేపట్టాలి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికారం మనిషి జీవితంలో అహంకారాన్ని నింపుతుందని అహంకారం మనిషి వ్యక్తిగత జీవితాన్ని పథనం చేస్తుందని డాక్టర్ బరిగెల శివ వాక్యానించారు. అహంకారం నెత్తికెక్కితే ప్రతి అధికారికి భూమ్మీద మనుషులు కానరారనేది వాస్తవానికి దగ్గరగా పరిగణించే స్వభావం అన్నారు. మనిషి లోపల వ్యక్తిగతమైన కుళ్ళుకుతంత్రాలను పెట్టుకొని పైకి నటించే వ్యక్తులు ప్రభుత్వ వ్యవస్థలలోనే కాకుండా సమాజంలో కూడా చాలా ప్రమాదాలను సృష్టిస్తారని భావించాల్సి ఉంటుందన్నారు. కర్రకు పట్టిన చెదలు మనిషి ఆడే అబద్దాలు ఒక్కటేనంటూ సంబోధిస్తూ కర్రకు పట్టిన చెదలు కర్రను నాశనం చేస్తుందని మనిషి ఆడే అబద్దాలు మనిషిని పతనం చేస్తాయంటూ తెలిపారు. ఇది కర్మ సిద్ధాంతం నేర్పించే మూల సూత్రం లాగా భావించాల్సి ఉంటుందంటూ అధికారం అడ్డం పెట్టుకొని వ్యవస్థలను విద్యార్థులను వ్యవస్థ మూలాలను నాశనం చేసే అధికారులు కర్మ సిద్ధాంత ఫలితాలను వాళ్ళు అనుభవించకపోయినప్పటికీ వాళ్ళ కుటుంబ పిల్లలు కచ్చితంగా అనుభవించి తీరుతారంటూ ఒక్కానించి చెప్పారు కర్మ సిద్ధాంతానికి కనికరమనేది ఉండదన్నది కేయూ పాలన అధికారులు గుర్తుంచుకోవాలంటూ హెచ్చరించారు. కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ , జగన్మోహన్ రాజు అధికార పదవిని అడ్డం పెట్టుకొని సిద్దపరచిన బిల్లుల అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలంటూ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కేయూ వీసి ప్రతాప్ రెడ్డి హాయంలో ఏ అక్రమార్కుడు కైతే కుల ప్రాతిపదికన విద్యార్థి సంఘాలు సహకారంగా ఉంటూ వాళ్ళను వెనకేసుకొస్తున్నాయో అలాంటి అక్రమార్కులకే పాలన పదవుల్లో పెద్దపీట వేస్తూ కేయూ పాలనను అక్రమాల వైపు నడిపిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు కలవన్నారు. అలాంటి అవినీతి అక్రమార్కులను వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ బాగు కోసం మాట్లాడుతున్న వ్యక్తులపై కుల ప్రాతిపదికన కలిగిన గుంపు సమూహాలతో శారీరక మానసిక ఆర్థిక దాడులు చేయిస్తున్నారని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో పరిపాలనపరమైన అభివృద్ధి అంశాలను కేయూలోని అత్యంత విలువైన పాలకమండలి సమూహం పాలకమండలి సమావేశాల్లో అంశాల వారీగా నిర్ణయాలు తీసుకొని వాటిని అనుమతించి ఆమోదం తెలుపుతూ అమలుపరచాల్సిన ప్రతి సందర్భంలో ప్రస్తుత వీసీ ప్రతాప్ రెడ్డి హాయంలో సామాన్యులకు మొండి చేయిలాగా అక్రమార్కులకు, అవినీతిపరులకు అండగా నిలవడం కోసం పెద్ద ఎత్తున కుట్రలు జరుగుతున్నాయని అందువల్లనే ప్రతి పాలకమండలి సమావేశంలో తీసుకోబడుతున్న నిర్ణయాలను రహస్యంగా దాస్తూ చివరకు (ఆర్టిఐ) సమాచార హక్కు చట్టాల కింద ఆర్జీలు పెట్టినప్పటికీ సమాచారాలను ఇవ్వకపోతుండడం గమనిస్తుంటే అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో పెరిగిపోతున్నాయో విశ్వవిద్యాలయ మేధావులు రాష్ట్ర ప్రభుత్వం గమనించాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో 2014 నుండి జరుగుతున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవన్మరణ పోరాటానికి ఎప్పుడు న్యాయం జరుగుతుందో తెలియదు గానీ కేయూ పాలన అధికారులు మాత్రం కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో సమస్య పరిష్కరించాల్సింది పోయి సుమారుగా ఐదు పాలకమండలి సమావేశాల్లో అట్టి సమస్యను పెట్టి గుట్టు తప్పుడు కాకుండా అమలు పరచలేమంటూ పక్కన పెడుతుండడం ఎంతటి మోసమో రాష్ట్ర ప్రభుత్వం గమనించాలన్నారు. యూనివర్సిటీ చట్టాలకు అర్హులైన ప్రతి పార్ట్ టైం టీజర్ కు మేలు చేయాల్సిన అధికారులు దొడ్డిదారిన దొంగ దారిన అక్రమ పద్ధతిలో వచ్చిన రెగ్యులర్ అధ్యాపకులకు మాత్రం 100కు 110 శాతం న్యాయం చేస్తూ తిరుగులేని నిజాయితీని కనపరుస్తున్నారని మండిపడ్డారు.

అక్రమాలతో కలకలలాడుతున్న కేయూ

కాకతీయ విశ్వవిద్యాలయానికి ప్రధాన గుండెకాయగా కొనసాగుతున్న ఎగ్జామ్ బ్రాంచ్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాటి నుండి ఇప్పటివరకు క్షేత్రస్థాయి క్రమాలకు పాల్పడినట్లుగా గతంలో ఎగ్జామ్ బ్రాంచ్ నిర్వహణపై పలు సందర్భాల్లో క్రిమినల్ కేసులు కూడా నమోదైనప్పటికిని అధికారులు మాత్రం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అక్రమార్కులను అదే స్థానంలో అధికారిగా కొనసాగిస్తూ తమ నిజాయితీని చాటుకుంటూ ఉండడం అధికారుల గొప్పతనంలా భావించాల్సి ఉంటుందన్నారు. వీసీ హాయంలో జరిగిన ఎక్సమ్ బ్రాంచ్ పరిపాలనపై సిఐడి విచారణ చేపట్టాలంటూ డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిధిలో గల అన్ని విభాగాలకు అధికార సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే సొంత కళాశాలలు నడుపుకుంటూ ఫలితాల రూపంలో, గోల్డ్ మెడల్స్ రూపంలో తగిన సహాయం పొందడాన్ని ఫార్మసీ ఇంజనీరింగ్ బి.ఎడ్ రెగ్యులర్ కోర్సులలో పీజి యూజి అక్రమాలపై క్షేత్రస్థాయి విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తం మీదుగా రహస్యంగా ఉండాల్సిన కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్ష నియంత్రణ విభాగం ప్రైవేట్ వ్యక్తుల సాఫ్ట్వేర్ రూపంలో విపరీతమైన అక్రమ దోపిడీ జరుగుతుందని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం రవ్వంతైనా ప్రక్షాళన చేయకపోవడం సిగ్గుకరమన్నారు.

ఆర్ఎస్ఎస్ గుండాను పెంచి పోషిస్తున్న వీసీ.

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఒక ఆర్ఎస్ఎస్ గుండా అధ్యాపకునిగా చలామనవుతూ పలువురు మేధావులను పలువురు ఉద్యోగులను పలువురు ఆచార్యులను పలువురు మహిళలను పలువురు జర్నలిస్టులను యూనివర్సిటీ పరిధిలోని అన్ని వర్గాలను చిత్రవధకు గురిచేస్తూ వాళ్లపై వీసీ అండతో రెచ్చిపోతున్నాడని ఇప్పటికీ పదుల సంఖ్యలో అలాంటి గుండా స్వభావం కలిగిన వ్యక్తిపై అధికారులకు ఆధారాలతో సహా వినతి పత్రాలు చేరవేయబడినప్పటికీ వాటిని చెత్తబుట్టలో పారేసిన పాలన అధికారులు సంవత్సర కాలం పాటు అధికార పదవిలో కొనసాగించి యూనివర్సిటీలో వాళ్లకు పడని వ్యక్తులపై యూనివర్సిటీని రక్షించాలనుకునే వ్యక్తులపై ఇలాంటి స్వభావం కలిగిన గుండాతో అతని మనుషులతో అతని సమూహంతో అతని మాఫియాతో ఎక్కడలేని దాడులు చేయిస్తున్నారని దానికి బోనస్ గాను పాలకమండలి సభ్యులంతా రహస్యంగా అక్రమంగా పదోన్నతి కల్పించి విశ్వవిద్యాలయంపై మరింత దాడులు చేయించడానికి సహకరించిన విధానం నా భూతో నా భవిష్యత్తు ఉన్నారు. కేయూ పాలన అధికారుల కళ్ళముందే దిక్కుమాలిన వార్తలన్నీ రాస్తూ స్వయంగా గ్రూపులలో పెడుతూ పలువురిని మానసికంగా వేధిస్తున్నప్పటికిని వీసీ అండ బలంగా ఉంటుంనందున ఎవరు అడ్డు చెప్పలేకపోతున్నారని అదే సందర్భంలో అట్టి ఆగడాలన్నీ మరి కొద్ది రోజుల్లో వెలుగులోనికి రాబోతున్నాయి అంటూ హెచ్చరికలు జారీ చేశారు. అధికార పదవులలో ఉన్న వాళ్లను మహిళలని చూడకుండా స్పాట్ వాయిస్ పేపర్ అడ్డం పెట్టుకొని ఆడుతున్న డ్రామాలు పూర్తిస్థాయిలో ఆధారాలతో సహా బయటపడబోతున్నాయంటూ దానికి జై భీమ్ సంస్థ ప్రాతినిధ్యం వహించబోతుందంటూ దానిని విశ్వవిద్యాలయం మేధావులు పోలీస్ ఉన్నతాధికారులు ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు.

ఫైనాన్స్ అవినీతితో కేయూ ఆదాయానికి ముప్పు .



ముఖ్యంగా కేయూ పాలనలో విధానపరమైన నిర్ణయాలతో పాటు అభివృద్ధి పరమైన అంశాలను వాటికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను సాంకేతిక ఆధారాలతో ఎస్టిమేషన్ బడ్జెట్ రూపంలో నిర్ధారించి అట్టి స్పెసిఫిక్ అంశాలను పాలకమండలిలో ఆమోదించుకున్నాక అభివృద్ధి పనులు చేపట్టాల్సింది పోయి కేయూలో ప్రతి విభాగంలో జరుగుతున్న అభివృద్ధి పనుల టెండర్లలో విపరీతమైన దోపిడీ జరుగుతుందని వాటిని పసిగట్టలేని విశ్వవిద్యాలయం మేధావులు అధికారులను ప్రశ్నిస్తే కేసులు పెట్టిస్తున్నారు అనే భయంతో ఎవరు మాట్లాడకపోవడం విశ్వవిద్యాలయ నిధులు కాంట్రాక్ట్ రూపంలో మాయం అవుతున్నాయి అన్నారు. 2017 నుండి 2022 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం హాస్టల్స్ విభాగంలో ఆకాశమే హద్దుగా అవినీతి జరిగిందని అట్టి అవినీతిపై వేయబడిన కమిటీలను కేయూ పాలన అధికారులు మాయం చేశారని ఇప్పటికి ఆధారాలు దొరకపోవడం కేయూ పాలన అధికారులు అవినీతి అక్రమాలను ఎంతటి స్థాయిలో పెంచి పోషిస్తున్నారో తెలంగాణ ప్రభుత్వం,విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి, విద్య కార్యదర్శి యోగితరాణా క్షేత్రస్థాయిలో పరిగణించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కేయూ 50 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఒకవైపు వీసి మరొకవైపు రిజిస్ట్రార్ ఇంకొక వైపు ఓఎస్డి తమ సామాజిక వర్గాలను పెంచి పోషిస్తూ మరోవైపు కాకతీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పలు సమావేశాలలో పలు కార్యక్రమాలలో అవినీతి అక్రమాలు చేస్తున్న వాళ్లకు వార్నింగ్ల రూపంలో హెచ్చరికలు చేస్తూ అలాంటి అవినీతి అక్రమార్కులతోనే సభలను పంచుకుంటూ, సమావేశాలను పంచుకుంటూ వాటిని నిజాయితీగా ప్రశ్నించే వ్యక్తుల వైపు నెట్టే ప్రయత్నం చేస్తూ భయభ్రాంతులకు గురిచేసే కుట్రలు,కుతంత్రాలు, చేస్తూ కేయూ పాలనతో పబ్బం గడపడం హేయనీయమన్నారు. జీతాలు మినహాయిస్తే ఆడిట్ ఫైనాన్స్ విభాగాలలో అవినీతి అక్రమాలకు సంబంధించిన బిల్లులు వేల రూపంలో దూసుకుపోతున్నాయని విద్యార్థి సంఘాలు వాటన్నిటిపై సమగ్ర విచారణ చేపట్టాలంటూ డిమాండ్ చేస్తున్నట్లు హెచ్చరించారు.కేయూలో జరుగుతున్న ప్రతి అవినీతి అక్రమాలపై లీగల్ ఒపీనియన్ అంటూ కొత్తరకమైన అవినీతి దందాకు తెరలేపి ప్రతి ఫైళ్ళపై వెలకట్టలేనంత సొమ్మును వెచ్చిస్తూ వాళ్లకు అనుకూలమైన వ్యక్తులను కాపాడడం కోసం లీగల్ ఒపీనియన్ ఆధారాలు తెప్పించి సహాయపడుతున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పలు అవినీతి అక్రమాల ఫైళ్లు బహిర్గతం చేస్తున్నాయన్నారు. మరోవైపు అవినీతికి పాల్పడిన మంచాల సదానందంను కాపాడుతూ ఇదే వీసి ప్రతాపప్ రెడ్డి హాయంలో జరిగిన 154.9 పాలకమండలి సమావేశంలో తీసుకోబడిన నిర్ణయానికి కట్టుబడి ఉండకుండా విభాగానికి సంబంధించిన హెడ్ పదవికి కట్టబెట్టి తమ నిజాయితీని చాటుకున్నారని అన్నారు.

కేయూ నిర్వీర్యానికి కుట్రలు జరుగుతున్నాయి.

వీసీ ప్రతాప్ రెడ్డితో పాటు అందరూ పాలన అధికారులు సత్యాన్ని అసత్యంగా మార్చడం కోసం అదే సందర్భంలో అసత్యాన్ని సత్యంగా మలవడం కోసం తెగ ఉబలాటపడుతూ ఆర్భాటంతో ఉరకలేస్తున్నారని కేయూలో జరుగుతున్న పలు పాలన విధానపరమైన నిర్ణయాలు ప్రస్ఫుటంగా గుర్తుచేస్తున్నాయన్నారు. అదే నేపథ్యంలో బలమైన సామాజిక వర్గాలకు చెందిన నాన్ టీచింగ్ ఉద్యోగులను చేతిలో పెట్టుకొని బోధనేతర ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేయడం జరుగుతుందని ఆ విధంగా నాన్ టీచింగ్ కార్యాలయాన్ని శాసిస్తూ సామాన్యులకు మొండి చేయగా పాలన అధికారులకు అనునాయంగా ఉన్నటువంటి వ్యక్తులకు లాభంగా కార్యాలయ కార్యకలాపాలు సాగుతున్నట్లుగా పలువురు ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు .అదే సందర్భంలో టీచింగ్ విభాగానికి చెందిన మరికొంతమంది బలమైన వాళ్లను చేతుల్లో పెట్టుకొని టీచింగ్ వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకుని పరిపాలిస్తున్నట్లుగా పలు పాలకమండలి సమావేశంలో తీసుకోబడుతున్న అంశాలు బాహాటంగా గుర్తు చేస్తున్నాయన్నారు. కేయూలో టీచింగ్ ఉద్యోగులైన నాన్ టీచింగ్ ఉద్యోగులైన కొంతమంది వ్యక్తులు ఆడవాళ్ళ ముందు ఫోజులు కొడుతూ టక్కుటిక్కులు వేసుకొని మా అంత మొనగాళ్లు మా అంత మగాళ్లు లేరనే విధంగా రుబాబుతో కూడిన పెత్తనం చేస్తుండగా అలాంటి వాళ్ళు వాళ్ళ మొనగాళ్ల తనాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ భూములు కబ్జా చేయబడిన ప్రాంతాల్లోనికి వెళ్లి టక్కుటిక్కులు తీసేసి టెంట్లు వేసుకొని ఉద్యమాలు చేసి కబ్జాలు చేయబడుతున్న భూములను యూనివర్సిటీకి రప్పించి అందులో అక్రమంగా కట్టిన ఇండ్లను తొలగించి ప్రహరీ గోడ నిర్మించి వాళ్ల హీరో ఇజాన్ని నిరూపించుకోవాలని ఇతవు పలికారు. పైపైకి ఎగిరి పడుతూ ఫొజులు కొట్టడం కాకుండా నిజాయితీగా పనిచేసే ఆత్మ గౌరవాన్ని మనస్సాక్షిని బలపరుచుకోవాలన్నారు. ఫొజులకు తక్కువ లేని పెద్ద మనుషులంతా రెండు గేట్ల మధ్య పనికిరాని పెత్తనం చేయడం మాని అసలైన హీరోయిన్ చేయడం కోసం కబ్జాలు చేయబడిన భూముల దగ్గర కొట్లాటకు దిగాలని సవాల్ విసిరారు. ఇప్పటికే పలు అధికారులు భూకబ్జాదారులతో చక్కని సయోధ్య ఏర్పరచుకొని కేయూ భూముల కబ్జాలలో ప్రత్యక్షంగా సహకరిస్తున్నారని అలాంటి కబ్జాలను ప్రశ్నిస్తూ పోరాటాలు చేస్తున్న సామాజిక వ్యక్తుల పట్ల కేయూలో లక్షల వారిగా జీతాలు తీసుకుంటున్న సార్లు దాడులు చేయిస్తున్నారని అలాంటి సార్లను పెంచు పోషిస్తున్న కేయూ వీసి రిజిస్ట్రార్ ఏదో ఒక రోజు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కేయూలో అక్రమ మార్గంలో అధికారంలోనికి వచ్చిన రిజిస్ట్రార్ ఓఎస్డీలు అక్రమార్కులకు చేదోడు వాదోడుగా కొనసాగుతూ అవినీతి చేయడానికి ఆస్కారం ఉన్న అధికారులను పదవుల్లో కొనసాగేలా జాగ్రత్తలు చేపడుతూ పలు పాలన అధికార పదవుల్లో అక్రమార్కులను నియమిస్తూ వీసీ చేతికి మరక అంటకుండా వీసీ తన అధికార కాల పరిమితిని సామరస్యంగా కొనసాగించడానికి ప్రయత్నాలు చేస్తూ ప్రత్యక్షంగానో పరోక్షంగానో అవినీతి అక్రమాలతో కేయూ పాలనను నింపడానికి మూటలు తరలిస్తున్నారనే అభియోగాలు అనుమానాలు విమర్శలు పెద్ద ఎత్తున కలవన్నారు.! ఫీజుల విషయం మొదలుకొని విద్యార్థులకు జరగాల్సిన ప్రతి న్యాయపరమైన అంశాల మీద పాలన అధికారులు అబద్దాల మీద అబద్దాలు ఆడుతూ విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారని హెచ్చరించారు.

విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎన్. బాలసుబ్రహ్మణ్యం భౌతికకాయానికి పోలీసు ఉన్నతాధికారుల ఘన నివాళి

శంషాబాద్, నవంబర్ 1 (జై భీమ్ న్యూస్)

విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎన్. బాలసుబ్రహ్మణ్యం భౌతికకాయానికి తెలంగాణ పోలీసు శాఖకు చెందిన పలువురు సీనియర్, విశ్రాంత ఐపీఎస్ అధికారులు ఘనంగా నివాళులర్పించారు. అమెరికా నుంచి ఆదివారం రాత్రి శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న బాలసుబ్రహ్మణ్యం పార్థివదేహానికి అధికారులు పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విమానాశ్రయంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భద్రతా సలహాదారు, తెలంగాణ మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ఎన్ఎస్‌జీ మాజీ డీజీ సుదీప్ లఖ్టాకియా, డీజీపీ లా అండ్ ఆర్డర్ మహేశ్ భగవత్, డీజీపీ ఆపరేషన్స్ అనిల్ కుమార్, డీజీపీ సీఐడీ & ఏసీబీ చారు సిన్హా, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐజీ కాంతి రాణా టాటా, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కుత్బుల్లాపూర్ డీసీపీ కోటిరెడ్డి, మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి, శంషాబాద్ డీసీపీ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బాలసుబ్రహ్మణ్యంతో కలిసి పనిచేసిన పలువురు సీనియర్ అధికారులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పోలీసు శాఖలో ఆయన అందించిన సేవలు, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణను కొనియాడారు. పోలీసు వ్యవస్థతో పాటు రవాణా రంగంలోనూ ఆయన ప్రవేశపెట్టిన విశిష్ట సంస్కరణలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాసేవకు, పోలీసు వ్యవస్థ అభివృద్ధికి విశేష కృషి చేసిన అనుభవజ్ఞుడైన అధికారిని కోల్పోవడం తీరని లోటని తెలిపారు. బాలసుబ్రహ్మణ్యం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.









కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్రబోయిన ముత్తయ్య కన్నుమూత





వైద్యుల తీవ్ర ప్రయత్నాలు ఫలించలేదు.. ముత్తయ్య మృతిపై డా. బరిగెల శివ తీవ్ర ఆవేదన కన్నీటి పర్యంతమైన గ్రామ పెద్దలు.. పలువురి ఘన నివాళులు

రాయపర్తి(జై భీమ్ న్యూస్)

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగిన ముద్రబోయిన ముత్తయ్య మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని జై భీమ్ టీవీ ఫౌండర్ ఉ చైర్మన్, ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు డా. బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతున్న ముత్తయ్యను కాపాడేందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారని తెలిపారు. మొదటి నుంచి వైద్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పటికీ చివరకు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ముత్తయ్య కోలుకోవాలని మొదటి నుంచి ఎన్నో ప్రయత్నాలు చేశామని, వైద్యులు కూడా తమ వంతు కృషి చేసినప్పటికీ మృత్యువుతో పోరాడి ఓడిపోవడం మనసును కలచివేసిందని డా. బరిగెల శివ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, అనారోగ్య పరిస్థితులతో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. అనారోగ్యంతో పోరాడుతున్న సమయంలో ఆర్థిక సమస్యలు కుటుంబంపై మరింత భారాన్ని మోపడం బాధాకరమని అన్నారు. ముత్తయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు జీనుగు వేమన రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పలువురు గ్రామ ప్రముఖులు కన్నీటి పర్యంతమై ముత్తయ్యకు ఘన నివాళులర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ముత్తయ్య మరణం కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముత్తయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

విద్యార్థినుల సంక్షేమమే లక్ష్యం..

కేజీబీవీలో మహిళా శక్తి స్టాల్
కేజీబీవీ ప్రిన్సిపల్ సునీత ప్రత్యేక చొరవతో
హాస్టల్‌లోనే నిత్యావసర వస్తువులు అందుబాటులోకి..
ప్రారంభించిన సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్



నల్లబెల్లి,1 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

హాస్టల్‌లో విద్యనభ్యసిస్తున్న బాలికలకు అవసరమైన వ్యక్తిగత, నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 'ఇందిరా మహిళా శక్తి' ప్రత్యేక స్టాల్‌ను ఆదివారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌ను గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ.. విద్యార్థినులు తమకు అవసరమైన వస్తువుల కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హాస్టల్‌లోనే అందుబాటులో ఉండేలా ఈ ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రతి నెల రెండవ శనివారం, ఆదివారాల్లో విద్యార్థినులకు అవసరమైన వ్యక్తిగత వినియోగ వస్తువులు, ఇతర నిత్యావసర సామగ్రిని ఇక్కడ కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థినుల సంక్షేమం, సౌకర్యాలు, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధాకర్, మండల సమైక్య అధ్యక్షురాలు జంగిలి మమత, కోశాధికారి ముత్యాల మౌనిక, భారతమాత గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యక్షురాలు కొండ కరుణ, తిరునగరి సుమాంజలి, మార్త వసంత, సీసీలు కొయ్యల యాకుబ్, కొలువల సాంబయ్య, వీవోఏలు పరుపాటి అరుణ, కొలగాని రవీందర్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎఫ్ఓ బిగ్ అప్డేట్ పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త..

ఇకపై వాట్సాప్‌లోనే పిఎఫ్ బ్యాలెన్స్ & సేవలు!

న్యూ ఢిల్లీ నవంబర్ 01(జై భీమ్ న్యూస్)

భారతదేశంలో ఉద్యోగం చేసే ప్రతి వేతన జీవికి అత్యంత నమ్మకమైన, దీర్ఘకాలిక ఆర్థిక భద్రత కల్పించే వ్యవస్థ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ). వ్యవస్థీకృత రంగంలో పనిచేసే కోట్లాది మంది శ్రామికుల రిటైర్మెంట్ అవసరాలు, అత్యవసర వైద్య ఖర్చులు, కుటుంబ సామాజిక భద్రతను పర్యవేక్షించడంలో ఈపీఎఫ్ఓ దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత డిజిటల్ యుగంలో, వినియోగదారుల సౌలభ్యానికి తగినట్లుగా తన సాంకేతిక మౌలిక వసతులను ఆధునీకరించేందుకు ఈపీఎఫ్ఓ పెద్దఎత్తున చర్యలు చేపట్టింది. ఈపీఎఫ్ఓ తన 74వ వ్యవస్థాపక దినోత్సవం (ఫౌండేషన్ డే) సందర్భంగా పీఎఫ్ ఖాతాదారులకు అత్యంత ప్రయోజనకరమైన నిర్ణయాలను, సంస్కరణలను తెరపైకి తెచ్చింది. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలలో చందాదారుల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరిచే పలు వినూత్న సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ కథనంలో వాట్సాప్ ద్వారా పీఎఫ్ సేవలు, నిష్క్రియాత్మక (ఇనాపరేటివ్) ఖాతాల ఆటోమేటిక్ సెటిల్‌మెంట్, డిజిటల్ సంస్కరణలు, సాధారణ ఉద్యోగులకు లభించే ప్రయోజనాలను వివరంగా తెలుసుకుందాం.

ఈపీఎఫ్ఓ 74వ వ్యవస్థాపక దినోత్సవం

న్యూఢిల్లీలో నిర్వహించిన ఈపీఎఫ్ఓ 74వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సంస్థ ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచాయి. సంస్థ కేవలం సాంప్రదాయ పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్ సంస్థగా మాత్రమే కాకుండా, అత్యాధునిక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా రూపాంతరం చెందుతోందన్న సంకేతాన్ని ఈ సమావేశం స్పష్టంగా అందించింది.

ఈ కార్యక్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పి ఐ బి) వెల్లడించిన వివరాల ప్రకారం:

సాధారణ ఖాతాదారులు పీఎఫ్ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలను తప్పించడం. క్లెయిమ్ తిరస్కరణల (క్లెయిమ్ రిజెక్షన్స్) శాతాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడం. ఆధునిక సమాచార సాధనాలైన (వాట్సాప్) వంటి వేదికలను ఉపయోగించి సేవల బట్వాడాను వేగవంతం చేయడం. సంస్థ సమర్థతను పెంచిన అధికారులకు, ప్రాంతీయ కార్యాలయాలకు 'భవిష్య నిధి అవార్డ్స్' అందించడం.

(వాట్సాప్) ద్వారా ఈపీఎఫ్ఓ సేవలు

స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి భారతీయుడు నిత్యం ఉపయోగించే అత్యంత సులభమైన యాప్ వాట్సాప్. ఇప్పటికే బ్యాంకింగ్ రంగం వాట్సాప్ సేవలను విజయవంతంగా అమలు చేస్తుండగా, ఇప్పుడు ఈపీఎఫ్ఓ సైతం ఈ దిశగా ముందడుగు వేసింది.



అందుబాటులోకి రానున్న కీలక సేవలు

1.(పీఎఫ్ బ్యాలెన్స్ విచారణ): సాధారణంగా పాస్‌బుక్ పోర్టల్ సర్వర్ డౌన్ ఉన్నప్పుడు బ్యాలెన్స్ తెలుసుకోవడం కష్టమవుతుంది. వాట్సాప్‌లో నిర్దిష్ట అధికారిక నంబరుకు 'హాయ్ ' లేదా కామెంట్ పంపడం ద్వారా ఖాతాదారులు రియల్ టైమ్ బ్యాలెన్స్ పొందవచ్చు.

2.(క్లెయిమ్ స్టేటస్ ట్రాకింగ్): ఉద్యోగి అప్లై చేసిన క్లెయిమ్ ఏ దశలో ఉందో (ఉందర్ ప్రాసెస్ , అప్రూవ్డ్ , రిజెక్టెడ్ , సెటిల్డ్) తక్షణమే తెలుసుకోవచ్చు.

3.(ఫారమ్ సమర్పణ మార్గదర్శకాలు): ఫారమ్ 19, 10సి , 31 లేదా 8ఏ ఎలా నింపాలో సూచనలు పొందవచ్చు.

4.(సభ్యుల వివరాల ధ్రువీకరణ):యూ ఏ ఎన్ నంబర్‌కు ఆధార్, బ్యాంక్ ఖాతా, పాన్ కార్డు లింక్ అయ్యాయో లేదో సులభంగా సరిచూసుకోవచ్చు.

5.(ఫిర్యాదు నమోదు ఉ పరిష్కారం):గతంలో ఉన్న ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, కొత్త సమస్యలను వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా డైరెక్ట్ చేయడం.

(భద్రతా ప్రమాణాలు)

వాట్సాప్ ద్వారా సమాచారం పొందడానికి ఖాతాదారుడి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ (యూ ఏ ఎన్ తో అనుసంధానించబడిన నంబర్) తప్పనిసరి.

(ఓటీపీ)ఆధారిత రెండు అంచెల భద్రతా వ్యవస్థ ద్వారా డేటా గోప్యతను రక్షిస్తారు.

అపరిచిత నంబర్ల నుండి ఆర్థిక సమాచారం లీక్ కాకుండా ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ విధానం అమలవుతుంది.

చిన్న, (నిష్క్రియాత్మక)ఖాతాల ఆటోమేటిక్ సెటిల్‌మెంట్

భారతీయ పీఎఫ్ వ్యవస్థలో (నిష్క్రియాత్మక ఖాతాలు) చాలా కాలంగా పెద్ద సవాలుగా మారాయి.

నిష్క్రియాత్మక ఖాతా అంటే ఏమిటి?

ఒక ఉద్యోగి ఉద్యోగం మారినప్పుడు లేదా మానేసినప్పుడు పాత పీఎఫ్ ఖాతా నుండి డబ్బులు విత్‌డ్రా చేయకుండా లేదా కొత్త కంపెనీకి (బదిలీ) చేయకుండా 36 నెలల (3 సంవత్సరాలు) పాటు ఎటువంటి కంట్రిబ్యూషన్ జమ కాకపోతే, ఆ ఖాతాను ఈ పి ఎఫ్ ఓ 'ఇన్-ఆపరేటివ్ ఖాతా'గా పరిగణిస్తుంది

రూ. 1,000 వరకు ఉన్న నిల్వల ఆటో-సెటిల్‌మెంట్

చాలామంది ఉద్యోగులు గతంలో చిన్న కంపెనీలలో పనిచేసి మానేసినప్పుడు, వారి ఖాతాల్లో రూ. 200, రూ. 500 లేదా రూ. 800 వంటి చిన్న మొత్తాలు మిగిలిపోతుంటాయి. ఆ చిన్న మొత్తం కోసం క్లెయిమ్ ఫారాలు నింపడం, యజమాని సంతకాలు తీసుకోవడం లేదా బ్యాంక్ వెరిఫికేషన్ చేయించడం అనవసర శ్రమగా భావించి వదిలేస్తుంటారు. దీనివల్ల కోట్లాది రూపాయల నిధులు నిరుపయోగంగా పేరుకుపోతున్నాయి. ప్రతిపాదిత కొత్త నిబంధన ప్రకారం, రూ. 1,000 వరకు బ్యాలెన్స్ ఉన్న అర్హతగల నిష్క్రియాత్మక ఖాతాలను ఈపీఎఫ్ఓ ఎటువంటి దరఖాస్తు లేకుండానే ఆటోమేటిక్‌గా సెటిల్ చేసి, సంబంధిత ఉద్యోగి యాక్టివ్ బ్యాంక్ ఖాతాకు నేరుగా జమ చేస్తుంది.

ఉద్యోగులకు చేకూరే ప్రయోజనాలు

సమయం, శ్రమ ఆదా: క్లెయిమ్ ఫారాలు సమర్పించాల్సిన పనిలేదు.నిధుల విడుదల: ఏళ్ల తరబడి పడి ఉన్న చిన్న నిల్వలు ఖాతాదారులకు చేరుతాయి.సిస్టమ్ శుద్ధీకరణ ఈపీఎఫ్ఓ డేటాబేస్ నుండి లక్షలాది నిష్క్రియ రికార్డులు క్లియర్ అయి, సర్వర్ పనితీరు మెరుగుపడుతుంది.

ఈపీఎఫ్ఓ వ్యవస్థాపక దినోత్సవ ముఖ్య విశేషాలు - భవిష్య నిధి అవార్డ్స్

ఈపీఎఫ్ఓ వ్యవస్థాపక దినోత్సవం కేవలం కొత్త విధానాల ప్రకటనకే పరిమితం కాకుండా, సంస్థ ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించడానికి వేదికగా నిలిచింది. (భవిష్య నిధి అవార్డ్స్) దేశవ్యాప్తంగా అద్భుతమైన పనితీరు కనబరిచిన ప్రాంతీయ (రీజినల్ , జోనల్) కార్యాలయాలు, విధి నిర్వహణలో విశేష కృషి చేసిన అధికారులను కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా సత్కరించారు. ఫీల్డ్ ఆఫీసుల పనితీరు అంచనా: క్లెయిమ్‌లను వేగంగా సెటిల్ చేయడం, పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం, డిజిటలైజేషన్ లక్ష్యాలను చేధించడంలో ముందున్న కార్యాలయాలకు ఈ గుర్తింపు దక్కింది.

ఈపీఎఫ్ఓ సాంప్రదాయ సేవలు (వర్సెస్) ఆధునిక డిజిటల్ విధానం

గతంలో పీఎఫ్ సేవలు ఎలా ఉండేవి, తాజా మార్పుల తర్వాత ఎలా మారాయో స్పష్టంగా అర్థం చేసుకోవడానికి ఈ క్రింది పట్టికను పరిశీలించండి: సేవా విభాగంపాత విధానం (ప్రస్తుత ఉ రాబోయే డిజిటల్ విధానం) బ్యాలెన్స్ తనిఖీపీఎఫ్ ఆఫీస్ లేదా వార్షిక స్టేట్‌మెంట్ స్లిప్పులుఉమాంగ్ యాప్, పోర్టల్, ఎస్ఎంఎస్ఉ సరికొత్త వాట్సాప్ సర్వీస్తొయిమ్ సమర్పణభౌతిక ఫారాలు (ఫారం 19, 10సి) కంపెనీ సంతకాలతో యు ఎన్ ఎ పోర్టల్ ద్వారా పూర్తిగా ఆన్‌లైన్ సబ్మిషన్ చిన్న నిల్వల క్లెయిమ్పిన్న మొత్తం కోసమైనా సుదీర్ఘ క్లెయిమ్ ప్రక్రియరూ. 1,000 లోపు నిష్క్రియ నిల్వలకు ఆటోమేటిక్ సెటిల్‌మెంట్లొయిమ్ సెటిల్మెంట్ సమయం20 నుండి 30 పనిదినాలు3 నుండి 7 రోజులు (అత్యవసరాలకైతే ఆటో-మోడ్‌లో గంటల్లోనే) ఫిర్యాదుల పరిష్కారంపోస్ట్ కాస్టలీ లెటర్లు రాయడం ఈపీఎఫ్ఐ జి ఎం ఎస్ పోర్టల్, సిపిగ్రామ్స్ , వాట్సాప్ చాట్‌బాట్

(ఖాతాదారులు తప్పనిసరిగా పూర్తి చేయవలసిన కొని పనులు)

ఈపీఎఫ్ఓ ప్రవేశపెడుతున్న అత్యాధునిక వాట్సాప్ సేవలు, ఆటో-సెటిల్‌మెంట్ లబ్ధి పొందాలంటే ప్రతి చందాదారుడు తమ ఖాతాకు సంబంధించి ఈ క్రింది అంశాలను అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరి: 1.యూ ఏ న్ వహి -- ఆధార్ లింకింగ్: సార్వత్రిక ఖాతా సంఖ్య (యూ ఏ న్) కు ఆధార్ కార్డు సీడింగ్ పూర్తయి ఉండాలి. పేరు, పుట్టిన తేదీ, లింగం వివరాలు ఆధార్ మరియు పీఎఫ్ రికార్డుల్లో అక్షరదోషాలు లేకుండా ఒకేలా ఉండాలి. 2.యాక్టివ్ బ్యాంక్ ఖాతా కేవైసీ : ప్రస్తుతం పనిచేస్తున్న బ్యాంక్ ఖాతా నంబర్, సరైన ఐఎఫ్ఎస్సి కోడ్‌ను యూ ఏ ఎన్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి. బ్యాంక్ ద్వారా (డిజిటల్ సిగ్నేచర్ అప్రూవల్) జరిగి ఉండాలి. ఆటో-సెటిల్‌మెంట్ సమయంలో డబ్బులు నేరుగా ఈ ఖాతాకే జమ అవుతాయి. 3.పాన్ కార్డు (పాన్) అనుసంధానం: సర్వీస్ 5 సంవత్సరాల కంటే తక్కువ ఉండి, విత్‌డ్రా మొత్తం రూ. 50,000 దాటినప్పుడు(టీడీఎస్) అధికంగా కట్ కాకుండా ఉండాలంటే పాన్ కార్డు లింక్ చేయడం అత్యవసరం. 4.మొబైల్ నంబర్ అప్‌డేట్: ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నంబరే యూ ఏ ఎన్ ఖాతాలోనూ ఉండాలి. రాబోయే వాట్సాప్ సేవలు కూడా ఇదే రిజిస్టర్డ్ నంబర్ ఆధారంగా పనిచేస్తాయి. 5.ఈ-నామినేషన్ దురదృష్టవశాత్తూ చందాదారుడు మరణిస్తే, అతని కుటుంబానికి బీమా (గరిష్టంగా రూ. 7 లక్షల వరకు) మరియు ఈపీఎస్ పెన్షన్ సజావుగా అందడానికి ఈ-నామినేషన్ దాఖలు చేయడం చట్టబద్ధమైన బాధ్యత. ఈపీఎఫ్ఓ చేపట్టిన ఈ సంస్కరణలు భారతదేశంలో సామాజిక భద్రతా రంగాన్ని మరింత పారదర్శకంగా, శ్రామికహితంగా తీర్చిదిద్దడంలో గొప్ప ముందడుగు. వాట్సాప్ వంటి అత్యంత ప్రజాదరణ పొందిన మాధ్యమాల ద్వారా సేవలను నేరుగా ప్రజల చేతుల్లోకి తేవడం వల్ల దళారుల ప్రమేయం పూర్తిగా తొలగిపోతుంది. ప్రతి వేతన జీవి తమ పీఎఫ్ ఖాతా కేవైసీ (కేవైసీ) వివరాలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవడం ద్వారా ఈ నూతన సంస్కరణల ఫలాలను సంపూర్ణంగా పొందవచ్చు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

మహిళా పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం

వరంగల్ సీపీ ఎన్.శ్వేత, ఐపీఎస్





వరంగల్, నవంబర్ 1(జి భీమ్ న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు అధికారులు, సిబ్బందికి శనివారం భీమారంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హోంగార్డుల నుంచి ఉన్నతాధికారుల వరకు సుమారు 360 మంది మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ ఎన్.శ్వేత మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలతో పాటు పోలీస్ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళా సిబ్బంది పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువస్తున్నారని ప్రశంసించారు. మహిళా పోలీసుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు వారి ఆరోగ్యం, సంక్షేమంపై అవగాహన కల్పించడమే ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య, కుటుంబ, వృత్తిపరమైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. న్యూట్రిషనిస్ట్ శ్రీలత సమతుల్య పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సైకాలజిస్ట్ ప్రొఫెసర్ రాధా మాట్లాడుతూ కుటుంబ, వృత్తిపరమైన ఒత్తిళ్లను అధిగమించేందుకు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. భావోద్వేగ నియంత్రణ, సానుకూల దృక్పథం, తగిన విశ్రాంతి, కుటుంబ సభ్యులు, సహచరుల సహకారంతో మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఇన్‌స్పెక్టర్లు సువర్ణ, సుజాత, ఎస్సైలు కిరణ్మయి, శ్రావణి, లలిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

భీమారంకు హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్ తరలింపు

ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం





వరంగల్, నవంబర్ 1 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని అదనపు డీసీపీ (క్రైమ్స్) బాలస్వామి అన్నారు. సుబేదారి నుంచి భీమారంకు మార్చిన హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ గృహహింస, వేధింపులు, కుటుంబ సమస్యలతో బాధపడుతున్న మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. బాధిత మహిళలకు అవసరమైన రక్షణతో పాటు కౌన్సిలింగ్, వైద్య, న్యాయ సహాయం అందించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. క్రైమ్ ఏసీపీ సదయ్య మాట్లాడుతూ మహిళా పోలీస్ స్టేషన్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా మహిళలకు సత్వర సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న మహిళా సహాయక కేంద్రం ద్వారా ఇప్పటివరకు సుమారు 28 వేల మంది మహిళలకు సేవలందించినట్లు తెలిపారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్‌తో పాటు వైద్య, న్యాయ సహాయం, తాత్కాలిక ఆశ్రయం కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ పులి రమేష్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హార్టికల్చర్ లెక్కలపై బల్దియా కమిషనర్ స్పందించాలి!

రూ.47.75 లక్షల మొక్కల కొనుగోళ్లపై స్పష్టత ఏది?
267 పనుల వివరాలు ప్రజల ముందుంచాలి!
టెండర్లు, బిల్లులు, సిబ్బంది విధులపై సమగ్ర విచారణకు ఆదేశించాలి..
జై భీమ్ న్యూస్ సందేహాలకు సమాధానం చెప్పాలి!

వరంగల్, 1 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగంలో మొక్కల కొనుగోళ్లు, పనుల కేటాయింపులు, బిల్లుల చెల్లింపులు, సిబ్బంది నిర్వహణకు సంబంధించి వెలుగులోకి వచ్చిన గణాంకాలపై నగరవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రజాధనంతో చేపట్టిన పనులపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నా.. వాటికి సంబంధించి అధికారిక వివరణ మాత్రం ప్రజలకు అందాల్సి ఉంది.

రూ.47.75 లక్షల మొక్కలు ఎక్కడున్నాయి?

హార్టికల్చర్ విభాగం ద్వారా మొక్కల కొనుగోళ్లకు రూ.47.75 లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొంటున్న వివరాలపై సమగ్ర సమాచారం వెల్లడించాలి. ఈ నిధులతో ఎన్ని మొక్కలు కొనుగోలు చేశారు? ఏయే సంస్థల నుంచి సరఫరా జరిగింది? ఎక్కడెక్కడ నాటారు? ప్రస్తుతం ఎన్ని మొక్కలు జీవించి ఉన్నాయి? వాటి సంరక్షణకు తీసుకున్న చర్యలేమిటి? కొనుగోలు బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, క్షేత్రస్థాయి వివరాలను పరిశీలిస్తేనే వాస్తవ పరిస్థితి స్పష్టమవుతుంది.

267 పనులపై పూర్తి వివరాలు వెల్లడించాలి!

హార్టికల్చర్ విభాగానికి సంబంధించి 267 పనుల్లో 32 పనులకు మాత్రమే టెండర్లు నిర్వహించినట్లు ప్రచారంలో ఉన్న గణాంకాలపై కమిషనర్ వివరణ ఇవ్వాలి. మిగిలిన 235 పనులను ఏ విధానంలో కేటాయించారు? వాటికి అనుమతులు ఉన్నాయా? నిబంధనల ప్రకారం టెండర్ల నుంచి మినహాయింపు ఇచ్చారా? పనులు ఎవరికి అప్పగించారు? ఎంత మొత్తంలో బిల్లులు చెల్లించారు? అనే వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

బిల్లుల చెల్లింపులపై తనిఖీ జరిగిందా?

పనులు పూర్తయినట్లు ధ్రువీకరించిన అధికారులు ఎవరు? కొలతల పుస్తకాలు, వర్క్ ఆర్డర్లు, బిల్లులు సరిపోల్చి పరిశీలించారా? చెల్లింపులకు ముందు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? ఏవైనా ఆడిట్ అభ్యంతరాలు నమోదయ్యాయా? ఉంటే వాటిపై తీసుకున్న చర్యలేమిటి? ఈ అంశాలపై కమిషనర్ స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

187 మంది సిబ్బంది విధులపై పర్యవేక్షణ ఏది?

విభాగంలో 23 మంది శాశ్వత సిబ్బందితో పాటు 164 మంది బేటా సొర్సింగ్ సిబ్బంది ఉన్నట్లు పేర్కొంటున్న వివరాలపైనా సమీక్ష అవసరం. సిబ్బంది హాజరు, విధుల కేటాయింపు, వేతనాల చెల్లింపులు, క్షేత్రస్థాయి పనితీరును అధికారులు ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు? సిబ్బంది వివరాలు, హాజరు పట్టికలు, వేతనాల రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి.

కమిషనర్ ఆదేశాలతో సమగ్ర విచారణ సాధ్యమే!

ఈ వ్యవహారంలో ఎవరినీ ముందుగానే తప్పుబట్టడం జై భీమ్ న్యూస్ ఉద్దేశం కాదు. అయితే ప్రజాధనం వినియోగంపై సందేహాలు తలెత్తినప్పుడు వాటికి రికార్డుల ఆధారంగా సమాధానాలు రావాలి. అందుకే హార్టికల్చర్ విభాగానికి సంబంధించిన కొనుగోలు పత్రాలు, పనుల కేటాయింపులు, టెండర్ల వివరాలు, బిల్లులు, చెల్లింపులు, సిబ్బంది హాజరు రికార్డులపై సమగ్ర తనిఖీ నిర్వహించాలని కోరుతున్నాం.

బల్దియా కమిషనర్ ప్రజలకు సమాధానం చెప్పండి!

నగరాన్ని పచ్చదనంతో నింపాల్సిన హార్టికల్చర్ విభాగం పనితీరుపై ప్రజలకు పూర్తి వివరాలు తెలియాల్సిన అవసరం ఉంది. రూ.47.75 లక్షల ఖర్చుకు సంబంధించిన లెక్కలు ఏమిటి? 267 పనుల్లో టెండర్లు, ఇతర కేటాయింపుల విధానం ఏమిటి? 235 పనుల చెల్లింపుల వివరాలేమిటి? సిబ్బంది విధుల పర్యవేక్షణ ఎలా జరుగుతోంది?ఈ ప్రశ్నలపై గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించి అధికారిక వివరణ ఇవ్వాలని జై భీమ్ న్యూస్ కోరుతోంది. అవసరమైతే ప్రత్యేక ఆడిట్‌కు ఆదేశించి, విచారణ నివేదికను ప్రజల ముందుంచాలి. పచ్చదనం పేరుతో ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క ఉండాలి.. ప్రజాధనంపై ప్రజలకు జవాబుదారీతనం ఉండాలి!

నేడు ప్రజావాణి కార్యక్రమం

హన్మకొండ, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)



హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చాహత్ బాజ్ పాయి కోరారు.

ఎంజీఎం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి


హన్మకొండ, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)




వరంగల్ ఎంజీఎం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ ఎంజీఎం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంలో భాగంగా ఆస్పత్రి వెలుపల కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల ప్రస్తుత స్థితిగతులు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, వివిధ విభాగాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సురేష్ బాబు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ దేవిక చౌహాన్, ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి





హన్మకొండ, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో కీలక సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు, బైలా, జర్నలిస్టుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రస్తుత కమిటీ కాలపరిమితి ముగిసి రెండేళ్లు గడిచినా ఎన్నికలు నిర్వహించకపోవడం పట్ల సమావేశం విచారం వ్యక్తం చేసింది. ప్రస్తుత కమిటీని రద్దు చేసి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం సలహా కమిటీని వెంటనే ప్రకటించాలని కోరింది. బైలా కమిటీని తాము తిరస్కరిస్తున్నట్లు సమావేశంలో స్పష్టం చేశారు. గతంలో అమలులో ఉన్న బైలా ప్రకారం ఎన్నికైన కమిటీ, అదే బైలాను విస్మరించడం అనైతికమని పేర్కొన్నారు. బైలా కమిటీ పేరుతో ఏర్పాటు చేసిన కమిటీలో ఉన్న యూనియన్ నాయకులు ఆ కమిటీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కోసం రెండు జిల్లాల యూనియన్ నాయకులతో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. గత ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ కమిటీలో సభ్యులుగా నియమితులైన యూనియన్ సభ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిగే వరకు దశలవారీగా యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టేందుకు జర్నలిస్టులంతా సిద్ధంగా ఉండాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ నిర్ణయాలను రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, సభ్యుల ఆమోదంతో తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ, డెస్క్ జర్నలిస్టు కన్వీనర్ శంకేసి శంకర్‌రావు, రాష్ట్ర నాయకులు చిలుముల సుధాకర్, కక్కెర్ల అనిల్‌కుమార్, పొగాకుల అశోక్, దొంతు నవీన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కాపురి సుధాకర్, కార్యదర్శి హర్షం రాజ్‌కుమార్, హనుమకొండ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భూరం ప్రశాంత్, కార్యదర్శి తాళ్లపల్లి వేణుగోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్‌కుమార్, బొడిగె శ్రీను, కార్యవర్గ సభ్యులు కమటం వేణుగోపాల్, శ్రీకాంత్, డిజిటల్ మీడియా అధ్యక్షుడు అరెల్లి కిరణ్, కార్యదర్శి నాగరాజు, కెమెరామెన్ అధ్యక్షుడు చందు, బండి రవి, అమీర్, మునీర్, ఎస్.హరి, యుగేందర్, సంతోష్, విజయ్, ప్రభాకర్, అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘ఓట్ బచావో.. దేశ్ బచావో’ మహా ర్యాలీ కార్యక్రమంలో నకరకంటి మోహన్ గౌడ్

ఐనవోలు : (జై భీమ్ న్యూస్)

ఢిల్లీలోని రామలీల మైదానంలో ‘ఓటు చోరీ’ ఎన్నికల అక్రమాలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఇండియా కూటమి, రాహుల్ గాంధీ నేతృత్వంలో భారీ నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఏఐసీసీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి పిలుపు మేరకు ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ ఢిల్లీలో జరిగిన ‘ఓట్ బచావో.. దేశ్ బచావో’ మహా ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ....ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. అక్రమంగా ఓట్లను తొలగించడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేసి, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో జరిగిన మహా గర్జన ఒక ట్రైలర్ మాత్రమే. ఓటర్ల జాబితా నుంచి లక్షలాది మంది పేర్లను అక్రమంగా తొలగించడం ద్వారా మీరు ప్రజల గొంతు నొక్కలేరన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ ప్రధాని కూడాఓటు చోరికి పాల్పడలేదన్నారు.ప్రతి ఎన్నికలో ఓటు చోరీకి పాల్పడుతూ అధికారాన్ని పొందుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు.నరేంద్ర మోడీ ,అమిత్ షా లకు ,జ్ఞానేశ్ కుమార్ తొత్తుగా మారి వారి ఆదేశాల మేరకు ఓటు దొంగతనానికి పాల్పడుతున్నాడన్నాజ్ఞానేశ్ కుమార్ ను తొలగించి తొలగించిన ఓట్లలో ఓటర్ లిస్టులో చేర్చాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.





ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లోనూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆర్డీవోలు, మండల స్థాయిలో ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు

హైదరాబాద్, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)



హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్–ఎస్‌బీ) 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి బోర్డు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత 37 సంవత్సరాలుగా హైదరాబాద్ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంతో పాటు మురుగునీటి నిర్వహణలో హెచ్ఎండబ్ల్యూఎస్–ఎస్‌బీ కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నగర అభివృద్ధి, ప్రజారోగ్యం, సమగ్ర ప్రగతికి బోర్డు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో నీటి భద్రత, జల వనరుల సుస్థిర నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్‌లో ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మంచినీటి వనరులను పరిరక్షించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. గృహావసరాలకు సంబంధం లేని అవసరాల కోసం మంచినీటి వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ‘డయల్ గ్రీన్ ట్యాంకర్ -- గ్రీన్ ట్యాంకర్ ఆపరేషన్స్’ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి అన్నారు. సుస్థిర నీటి నిర్వహణ దిశగా ఇది సరైన సమయంలో చేపట్టిన కీలకమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, నిర్మాణ సంస్థలు, వాణిజ్య సంస్థలు తమ తోటల పెంపకం, నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాల కోసం శుద్ధి చేసిన మురుగునీటిని విస్తృతంగా వినియోగించాలని సీఎం కోరారు. దీనివల్ల మంచినీటిపై ఆధారపడటం తగ్గడంతో పాటు గృహావసరాలకు అవసరమైన మంచినీరు అందుబాటులో ఉండేలా చూడవచ్చని తెలిపారు. నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సమిష్టి బాధ్యతగా స్వీకరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సుస్థిరమైన, నీటి భద్రత కలిగిన హైదరాబాద్ నిర్మాణంలో ప్రజలు, ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, ఇతర సంస్థలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కోర్ అర్బన్ రీజియన్ (క్యూఆర్ఈ) ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

మూడేళ్లు దాటినా కదలని కుర్చీలు..

ఈ మధ్య కాలంలో పదవి విరమణ చేసిన ఉన్నతాధికారి ‘కాసులు’ తీసుకొని ‘ కవర్ ‘ చేశాడు
నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులే ‘జో ‘ల పాడితే ఎలా?
నలుగురు ఆర్ఐ లు అందులో ఇద్దరిపై ‘కేసు’ల వ్యవహారాలు
జై భీమ్ న్యూస్ ఈ వ్యవహారంపై అధికారిక స్పందనను కోరుతోంది.
కమిషనర్ స్పందించాలి..!



వరంగల్, 1 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల (ఆర్ఐల) పోస్టింగుల వ్యవహారం పలు సందేహాలకు తావిస్తోంది. సాధారణంగా మూడేళ్లకు స్థాన మార్పులు జరగాల్సి ఉండగా, నలుగురు ఆర్ఐలు మూడేళ్లకు పైగా ఒకే స్థానాలలో కొనసాగుతున్నారు. వీరిలో ఇద్దరిపై సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించిన వ్యవహారాలు ఉన్నట్లు తెలుస్తోంది. కేసుల ప్రస్తుత స్థితి, శాఖాపరమైన విచారణలు, సంబంధిత అధికారుల నిర్ణయాలు ఏమిటన్నది అధికారులే చెప్పాలి. అసలు ఇంతకాలం ఒకే స్థానంలో కొనసాగించడానికి కారణాలేమిటన్నదే కీలక ప్రశ్నగా మారింది. బదిలీ నిబంధనలు అందరికీ సమానంగా వర్తిస్తున్నాయా? లేక కొంతమందికి ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నారా? ఒకే పోస్టులలో కొనసాగుతున్న ఈ నలుగురు ఆర్ఐల విషయంలో పరిపాలనాపరమైన సమీక్ష జరిగిందా? అనే అంశాలపై బల్దియా అంతర్గత వ్యవహారాల్లో చర్చ జరుగుతోంది.

ఆర్ఐల కొనసాగింపుపై కమిషనర్ సమాధానం ఏది?

ఒకే స్థానంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న అధికారుల విషయంలో బదిలీ మార్గదర్శకాలు, పరిపాలనా ఉత్తర్వులు ఏం చెబుతున్నాయి? స్థాన మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలు ఎందుకు అమలుకావడం లేదు? ఇద్దరు ఆర్ఐలకు సంబంధించిన కేసుల నేపథ్యంలో శాఖాపరంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారు? వారిని అదే బాధ్యతల్లో కొనసాగించేందుకు ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారా? ఈ ప్రశ్నలకు గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ టి. వెంకన్న స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. నలుగురు ఆర్ఐల సర్వీస్ వివరాలు, పోస్టింగ్ కాలపరిమితి, బదిలీ ఉత్తర్వులు, సంబంధిత కేసులపై అధికారిక రికార్డులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఇంటలిజెన్స్, విజిలెన్స్, ఏసీబీ లతో విచారణ జరపాలని వరంగల్ నగర ప్రజలు కోరుకుంటున్నారు. కమిషనర్ గారూ.. బల్దియాలో ఆర్ఐల దీర్ఘకాలిక పోస్టింగుల వెనుక ఉన్న పరిపాలనా కారణాలను ప్రజలకు వివరించండి. నిబంధనల అమలుపై స్పష్టత ఇవ్వండి. జై భీమ్ న్యూస్ ఈ వ్యవహారంపై అధికారిక స్పందనను కోరుతోంది.

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు ప్రారంభం

యోగాతో ప్రారంభం.. మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ, రోడ్డు ర్యాలీ, మొక్కల నాటకం






రాజమహేంద్రవరం, నవంబర్ 1(జై భీమ్ న్యూస్)

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.యు.వి. మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిటైర్డ్ డీపీటీఓ వై.ఎస్.ఎన్. మూర్తి యోగా గురువుగా పాల్గొని ఉద్యోగులకు యోగా అభ్యాసాలను నిర్వహించారు. యోగా కార్యక్రమం అనంతరం ఉద్యోగులందరితో మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ చేయించారు. సుస్థిర జీవనశైలి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రోడ్డు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిపో గ్యారేజీ ఆవరణలో మొక్కలు నాటారు. వారోత్సవాల్లో భాగంగా యోగా, వ్యాయామం, విద్యుత్ పొదుపు, నీటి సంరక్షణ, సుస్థిర ఆహారపు అలవాట్లు, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఈ-వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల పునర్వినియోగం తదితర అంశాలపై ఆర్టీసీ ఉద్యోగులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ సుస్థిర జీవనశైలిని అలవర్చుకోవాలని కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్‌తో పాటు కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్‌వైజర్లు, గ్యారేజీ సిబ్బంది, ట్రాఫిక్, భద్రతా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 60 మంది కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ఎంజీఎం భోజనం పై ఫిర్యాదుల వెల్లువ..

అధికారుల పర్యవేక్షణ ఏది?

వరంగల్, 1 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)



ఉత్తర తెలంగాణకు ప్రధాన వైద్యకేంద్రంగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. నిర్ణీత మెనూ ప్రకారం భోజనం అందడం లేదని, పాలు, గుడ్ల పంపిణీలోనూ లోపాలున్నాయని రోగులు, రోగులబంధువులు ఆరోపిస్తున్నారు. ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్నం, రాత్రి భోజనం వరకు నాణ్యతపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొన్ని సందర్భాల్లో ఆహారం తినడానికి అనువుగా ఉండటం లేదని, బయట నుంచి భోజనం తెప్పించుకోవాల్సి వస్తోందని వారు చెబుతున్నారు.ఆహార సరఫరా కాంట్రాక్టర్ నిబంధనల ప్రకారం వ్యవహరిస్తున్నారా? రోగులకు అందించే ఆహారాన్ని ప్రతిరోజూ అధికారులు తనిఖీ చేస్తున్నారా? పాలు, గుడ్ల పరిమాణం, నాణ్యతను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? ఆహార సరఫరా బిల్లులు, మెనూ అమలు రికార్డులను పరిశీలిస్తున్నారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. డైటీషియన్, సంబంధిత సిబ్బంది పర్యవేక్షణ బాధ్యతలపైనా అధికారులు వివరణ ఇవ్వాలి.ఈ వ్యవహారంపై ఎంజీఎం సూపరింటెండెంట్ స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించాలి. ఆహార సరఫరాపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆరోపణల్లో వాస్తవాలను నిర్ధారించాలి. లోపాలు తేలితే కాంట్రాక్టర్‌తో పాటు బాధ్యత వహించే సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. రోగులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టాలని జై భీమ్ న్యూస్ కోరుతోంది. ఈ అంశంపై సూపరింటెండెంట్, సంబంధిత అధికారుల వివరణను కోరుతున్నాం.

రిజిస్ట్రేషన్ల వెనుక అసలు కథేంటి?

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వివాదాస్పద రిజిస్ట్రేషన్ల కలకలం!
గతంలో రాజేష్ పై ఆరోపణలు వస్తే మూడు రోజుల్లోనే సస్పెన్షన్..
ఇప్పుడు వెంకట్ లాల్ వ్యవహారంపై ఎందుకీ మౌనం?
ఉన్నతాధికారుల నిర్లక్ష్యమా?
విచారణలో జాప్యానికి కారణాలేంటి?
డాక్యుమెంట్ల పరిశీలన ఎక్కడ?
బాధ్యులపై చర్యలు ఎప్పుడు?

వరంగల్, 1 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

ప్రజల ఆస్తులకు చట్టబద్ధమైన భద్రత కల్పించాల్సిన వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కొన్ని రిజిస్ట్రేషన్లపై వెలువడుతున్న ఆరోపణలు పలు సందేహాలకు తావిస్తున్నాయి. ముఖ్యంగా వెంకట్ లాల్ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వివాదాస్పద డాక్యుమెంట్లపై ఆరోపణలు వినిపిస్తున్నా, వాటి పరిశీలన ఏ దశలో ఉందో అధికారులు వెల్లడించకపోవడం ఆసక్తికరంగా మారింది.

గతంలో మూడు రోజుల్లో చర్యలు.. ఇప్పుడెందుకు జాప్యం?

గతంలో ఇదే కార్యాలయంలో పనిచేసిన సబ్‌రిజిస్ట్రార్ రాజేష్‌పై ఆరోపణలు వచ్చినప్పుడు మూడు రోజుల్లోనే సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుత వెంకట్ లాల్ వ్యవహారంలో అదే స్థాయి వేగం కనిపించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గతంలో తీసుకున్న చర్యలకు, ప్రస్తుత పరిస్థితికి మధ్య ఉన్న వ్యత్యాసానికి కారణమేంటి? విచారణ ప్రారంభమైందా? సంబంధిత అధికారుల నుంచి వివరణలు తీసుకున్నారా? అన్నది స్పష్టత రావాల్సి ఉంది.

డాక్యుమెంట్ల పరిశీలనలో కీలక అంశాలెన్నో!

ఈ వ్యవహారంలో అసలు వాస్తవాలు తెలుసుకోవాలంటే వివాదాస్పద రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించాలి. ఒకే ఇంటి నంబరుతో వేర్వేరు డాక్యుమెంట్లు నమోదయ్యాయా? సర్వే నంబర్లు, పాత రిజిస్ట్రేషన్ వివరాలు సరిపోతున్నాయా? సాదాబైనామా, నాలా అనుమతులు, ఇతర ధ్రువపత్రాల ప్రామాణికతను పరిశీలించారా? అనే అంశాలు విచారణలో కీలకంగా మారనున్నాయి.

బాధ్యత ఎవరిది? పర్యవేక్షణ ఎక్కడ?

రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లను పరిశీలించిన సిబ్బంది ఎవరు? తుది ఆమోదం ఇచ్చిన అధికారుల పాత్ర ఏమిటి? రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసాలు గుర్తించారా? ఒకవేళ నిబంధనల ఉల్లంఘన జరిగితే దానిని గుర్తించడంలో విఫలమైన పర్యవేక్షణ వ్యవస్థ బాధ్యత ఏమిటి? ఈ కోణాల్లో విచారణ జరగాల్సిన అవసరం ఉంది.జిల్లా రిజిస్ట్రార్ నుంచి డీఐజీ స్థాయి వరకు అధికారులు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలి. ఆరోపణలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, విచారణ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

ప్రజల ఆస్తుల భద్రతే అసలు ప్రశ్న!

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత లోపిస్తే దాని ప్రభావం సామాన్య ప్రజల ఆస్తి హక్కులపై పడుతుంది. అందువల్ల ఈ వ్యవహారాన్ని ఒక వ్యక్తికి సంబంధించిన ఆరోపణలుగా మాత్రమే చూడకుండా, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలు ఎంతవరకు అమలయ్యాయనే కోణంలో పరిశీలించాలి.గతంలో మూడు రోజుల్లో చర్యలు తీసుకున్న వ్యవస్థ ఇప్పుడు ఏ దశలో ఉంది? వివాదాస్పద డాక్యుమెంట్ల పరిశీలన పూర్తయిందా? విచారణ నివేదిక ఎప్పుడు వెలువడుతుంది? ఆరోపణల్లో వాస్తవాలుంటే బాధ్యత వహించేది ఎవరు? ఈ ప్రశ్నలకు ఉన్నతాధికారుల సమాధానమే ఈ వ్యవహారంలో అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకురానుంది.

